
చిన్నారితో కలిసి పార్కును ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్, స్పీకర్ పోచారం


పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, స్పీకర్ పోచారం

## ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు..

- బాన్సువాడ పట్టణంలోని ఒకటో వార్డులో రూ.కోటీ50లక్షలతో నిర్మించిన అంబేద్కర్ భవన్‌ను స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డితో కలిసి మంత్రి కేటీ ఆర్ ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాసేపు దళిత సంఘాల నాయకులతో ముచ్చటించారు.
- రూ.3కోట్లతో నిర్మించిన మున్సిపల్ భవనం, రూ.1.50కోట్లతో ఆర్డీవో, తహ సీల్దార్ కార్యాలయ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు.
- రూ.40లక్షలతో సోలార్ విద్యుత్ దీపాలు, రూ.25లక్షలతో అంబేద్కర్ చౌర స్తాలో ట్రాఫిక్ లైటింగ్‌ను ప్రారంభించారు.
- కల్కి చెరువు ప్రాంతంలో రూ.4కోట్లతో నిర్మించిన పీఎస్ఆర్ చిల్డ్రన్స్ మల్టీ జనరేషన్ పార్కును చిన్నారి చందనతో కలిసి మంత్రి కేటీఆర్, స్పీకర్ పోచారం ప్రారంభించారు. అక్కడికి చేరుకున్న చిన్నారులను ఒక్కొక్కరిని పరిచయం చేసుకుంటూ వారితో కలిసి సరదాగా మాట్లాడారు.
- రూ.2కోట్లతో నిర్మించనున్న ఆధునిక దోబీఘాట్ నిర్మాణానికి సంబంధిం చిన శిలాఫలకాన్ని మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు.
- రూ.37.50కోట్లతో వంద పడకల సామర్థ్యంతో బాన్సువాడ ఏరియా దవా ఖాన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.
- రూ.85కోట్లతో వివిధ మౌలిక సముదాయాల అభివృద్ధి పనుల ప్రారంభో త్సవ శిలాఫలకాన్ని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆవిష్కరించారు.
- మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బాబూజగ్జీవన్‌రాం కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.

## బీఆర్ఎస్‌కు పోటీయే లేదు..

**డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి**



బాన్సువాడ, అక్టోబర్ 4: రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వమే అధి కారం చేపట్టబోతున్నదని ఉమ్మడి నిజా మాబాద్ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పోటీయే లేదన్నారు. సీఎం కేసీఆర్ పరిపాలనలో రాష్ట్రంలో ఊహించని విధంగా అభివృద్ధి జరిగింద న్నారు. ఇందుకు బాన్సువాడ నియోజ కవర్గంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీ ఆర్ ఆశీస్సులతో జరిగిన అభివృద్ధి తీరే నిదర్శనమని పేర్కొన్నారు. దాదాపు రూ.10వేల కోట్లతో బాన్సువాడ నియో జకవర్గం అద్భుతంగా మారిందన్నారు. ఇంతటి అభివృద్ధి గతంలో ఎన్నడూ ఏ నియోజకవర్గంలోనూ జరగలేదన్నారు. బాన్సువాడలో నిర్వహించిన ఆత్మీయ కృత జ్ఞతా సభ విజయవంతమైందని, సభకు వచ్చిన జనాన్ని చూసిన తర్వాత ప్రతిపక్ష పార్టీలకు మైండ్‌బ్లాక్ అయ్యిందన్నారు. మంత్రి కేటీఆర్ ఆశించిన మేరకు లక్ష మెజారిటీని ఈ ఎన్నికల్లో పోచారం శ్రీనివాస రెడ్డికి కట్టబెట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కృతజ్ఞతా సభకు స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలం దరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, వేదికపై స్పీకర్ పోచారం, ఎమ్మెల్యే షిండే, జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, ఐడీసీ చైర్మన్ వేణుగోపాలచారి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి, డాక్టర్ రవీందర్‌రెడ్డి



జై కేటీఆర్.. జై పీఎస్ఆర్
నినాదాలతో దద్దరిల్లిన బాన్సువాడ

# జనహితం.. అభివృద్ధి పథం


ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి కేటీఆర్, డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి

**అభివృద్ధి పనుల శంకుస్థాపన,** ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బుధవారం కామారెడ్డి జిల్లా బాన్సువాడలో పర్యటించిన ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌కు ప్రజలు, బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. హెలీప్యాడ్ వద్ద స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి తదితరులు మంత్రి కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. మూడున్నర గంటలపాటు సాగిన మంత్రి కేటీఆర్ పర్యటనలో భాగంగా తొమ్మిది అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం మార్కెట్ ఆవరణలో నిర్వహించిన కృతజ్ఞతా సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. రూ.10వేల కోట్లతో బాన్సువాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని లక్ష మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

- బాన్సువాడలో పర్యటించిన ఐటీ, పురపాలక, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్
- రూ.135.15కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు స్పీకర్ పోచారంతో కలిసి ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు
- బగ్గీ నడిపిన మంత్రి కేటీఆర్
- బహిరంగ సభకు తరలివచ్చిన జనం.. జనసంద్రమైన బాన్సువాడ
- గులాబీ జెండాలు, కటౌట్లు, తోరణాలతో గులాబీమయం


మంత్రి కేటీఆర్‌కు జ్ఞాపికను అందజేస్తున్న పోచారం కుటుంబసభ్యులు


చెట్టుపైకి ఎక్కి నేతల ప్రసంగం వింటున్న అభిమానులు


ఏరియా దవాఖాన భవనానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి కేటీఆర్, స్పీకర్ పోచారం, జడ్పీ చైర్‌పర్సన్ శోభ


సమీకృత డివిజనల్ కార్యాలయ సముదాయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్, స్పీకర్ పోచారం, చిత్రంలో జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే, జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ


మంత్రి కేటీఆర్‌తో కలిసి నినాదాలు చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, డాక్టర్ పోచారం రవీందర్ రెడ్డి


బాన్సువాడ కృతజ్ఞతా సభకు హాజరైన అశేష జనవాహిని




పాట పాడుతున్న మధుప్రియ


బహిరంగసభకు వస్తున్న దివ్యాంగుడు


చేతులెత్తి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతు తెలుపుతున్న ప్రజలు


ట్రాక్టర్‌లో సభకు వస్తున్న జనం

## జనసంద్రమైన బాన్సువాడ..

బాన్సువాడరూరల్/బాన్సువాడటౌన్/నస్రుల్లాబాద్, అక్టోబర్ 4: బాన్సువాడ పట్టణంలోని వీక్లీ మార్కెట్ మైదా నంలో నిర్వహించిన ఆత్మీయ కృతజ్ఞతా సభకు పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చారు. నియోజకవర్గంలోని 9 మండలాల నుంచి భారీగా పాల్గొన్నారు. వివిధ రవాణా మార్గాల్లో స్వచ్ఛందంగా వచ్చి బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డికి మద్దతు తెలిపారు. సభకు హాజరైన దాదాపు లక్ష మంది జనమంతా లబ్ధిదారులే కావడం విశేషం. అడుగడుగునా కేసీఆర్, కేటీఆర్, స్పీకర్ పోచారం కటౌట్లు.. గులాబీ జెండాలు, తోరణాలతో పట్టణ మంతా గులాబీమయమైంది. చాలా మంది పట్టణవాసులు స్వచ్ఛందంగా తమ వ్యాపార, వాణిజ్య దుకాణాలను మూసే సుకొని బీఆర్ఎస్ బహిరంగ సభకు తరలివెళ్లారు.


బాన్సువాడ కృతజ్ఞతా సభకు తరలివస్తున్న ప్రజలు

## బగ్గీ నడిపిన కేటీఆర్...

బాన్సువాడ పర్యటనలో భాగంగా రాష్ట్ర ఐటీ, పురపాలక, పరి శ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్వయంగా బగ్గీ(బ్యాటరీ వాహనం) నడుపుతూ సరదాగా గడిపారు. మొత్తం తొమ్మిది కార్యక్రమాల్లో పాల్గొన్న కేటీఆర్, బ్యాటరీ వాహనంలో స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే హన్మంత్ షిండే, పోచారం సురేందర్ రెడ్డిని ఎక్కించుకొని కలియతిరిగారు. దాదాపు ఐదారు కిలో మీటర్ల మేర బాన్సువాడ పట్టణంలో కేటీఆర్ బగ్గీ వాహనం నడు పుతూ గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. దారిపొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ పట్టణంలో పర్యటించారు.

